1st Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

సంపుటి : 2 సంచిక : 226 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 13 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 226 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 13 July 2025 PAGES : 8 PRICE : 3/-


## జనాభా పెంపుదలపై

# త్వరలో ఉత్తమ విధానం

●సంతానోత్పత్తి రేటు బాగా తగ్గిపోతోంది ●భవిష్యత్తు పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి

●తగినంత జనం ఉంటేనే దేశాభివృద్ధి సాధ్యం ●జనాభా దినోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 012)

జనాభా తగినంతగా ఉంటేనే అన్ని రంగాల్లో దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. దక్షిణ భారతదేశంలో జనాభా తగ్గిపోతుండడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో దేశంలో లోక్‌సభ సీట్లు పెరుగుతాయి.. కానీ దక్షిణాదిలో తగ్గిపోతాయని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకు అన్నివర్గాల నుంచి సలహాలు స్వీకరించి త్వరలో ఉత్తమ విధానాన్ని తీసుకువస్తామని వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో చైల్డ్‌కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అమరావతిలో 'ప్రపంచ జనాభా దినోత్సవం'పై శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. 'ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. అందుకే పిల్లల పెంపకం, ఆలనా పాలనా భారంగా అనిపించేవి కాదు. క్రమంగా ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్నాయి. అవి మళ్లీ పెరగాల్సిన అవసరం ఉంది' అని పేర్కొన్నారు. ప్రస్తుతం కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి ఐదేసి కేజీల బియ్యం చొప్పున ఇస్తున్నామని, జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకు అదనంగా మరో 10-15 కేజీల బియ్యాన్ని ఇవ్వాలని ఆలోచిస్తున్నామని తెలిపారు.

**సంతానోత్పత్తి రేట్ 2.1గా ఉండాలి**

'ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జనాభాతో పాటు సంతానోత్పత్తి రేట్ తగ్గిపోతోంది. యువత తగ్గిపోయి వృద్ధులు పెరుగుతున్నారు. సంతానోత్పత్తి రేట్ 2.1 కంటే తక్కువ ఉంటే జనాభా తగ్గిపోతుంది. మన దేశంలో సంతానోత్పత్తి రేట్ బిహార్‌లో 3.0, యూపీలో 2.4, ఝార్ఖండ్‌లో 2.3 ఉండగా.. -మిగతా 2లో

## రష్యాకు 40శాతం ఆయుధాలు ఉత్తరకొరియా సరఫరా: ఉక్రెయిన్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 12)

ఉక్రెయిన్ పై జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రష్యా కు ఉత్తరకొరియా మద్దతుగా ఉన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. -మిగతా 2లో

## జగన్ మనసులోని మాటలనే పేర్ని నాని, ప్రసన్న మాట్లాడుతున్నారు

జగన్ ను ప్రజలు లేవకుండా చేశారన్న దేవినేని ఉమ

సింగయ్య భార్యను బెదిరించి తప్పుడు ప్రకటన ఇప్పించారని మండిపాటు




## 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారు.. వాళ్ల అరెస్ట్ చూపించలేదు... కోర్టులో ప్రవేశపెట్టలేదు: జగన్

రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశ పాలన సాగుతోందన్న జగన్

చట్ట ప్రకారం నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని వ్యాఖ్య



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 012)

కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకుని నులిమేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామికమైన ప్రాథమిక -మిగతా 2లో

## ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

ఢిల్లీలో సీఎం చంద్రబాబు రెండ్రోజుల పర్యటన

కేంద్రమంత్రులతో భేటీలు

రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై చర్చ

ఈ నెల 17న రాష్ట్రానికి తిరిగి రాక

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 012)

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ -మిగతా 2లో

## 590 మంది వేదపండితులకు నిరుద్యోగ భృతి: మంత్రి ఆనం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 012)

ఆంధ్రప్రదేశ్‌లో 590 మంది వేద పండితులు నిరుద్యోగులుగా ఉన్నారని.. వారికి నెలకు రూ.3 వేల భృతి ఇవ్వాలని నిర్ణయించినట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం, దేవాదాయశాఖ సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సంయుక్త సమావేశంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఇతర అధికారులతో సమీక్షించి తీసుకున్న నిర్ణయాలను మంత్రి ఆనం వివరించారు. 'గతంలో సీఎం చంద్రబాబుతో నిర్వహించిన సమీక్షలో ఆలయాలకు సంబంధించిన పలు సమస్యలు మా దృష్టికి వచ్చాయి. ఆయా సమస్యలపై చర్చించి రావాలని సీఎం ఆదేశించారు. శ్రీవాణి ట్రస్టు నిధులపై నిర్ణయం తీసుకుంటామని బోర్డు చెప్పింది. విజయవాడ దుర్గ గుడికి మరో రోడ్డు వేసేందుకు తితిదే సహకారం కావాలి. తితిదే బోర్డులో అన్యమతస్థులు ఉన్న విషయం వాస్తవం. తితిదే బోర్డులో దాదాపు 1000 మంది అన్యమతస్థులు ఉన్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలో విచారణ కొనసాగుతోంది. తితిదే పరిధిలోని కళాశాలలు, పాఠశాలల్లో 192 పోస్టుల భర్తీపై చర్చించాం" అని ఆనం వివరించారు.

## కుర్చీ అంత ఈజీగా దొరకదు.. చిక్కితే వదలొద్దు: డీకే శివకుమార్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 12)

కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై రాజకీయం రోజురోజుకీ వేడెక్కుతోంది. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఓవైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నారు. అటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. తన చేతుల్లో ఏమీ లేదంటూనే 'ఆశ పడటంలో తప్పులేదు కదా' అనే సంకేతాలిస్తారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే చేసిన వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశంగా మారాయి. కుర్చీ దొరికితే వదలొద్దంటూ అధికార పీఠంపై తనకున్న ఆసక్తి గురించి ఆయన నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు.బెంగళూరు లో న్యాయవాదుల సంఘం ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఇక్కడ చాలామంది లాయర్లు సీట్లు ఖాళీగా ఉన్నా అందులో కూర్చోవట్లేదు. కానీ, మేమందరం మాత్రం ఓ కుర్చీ కోసం తీవ్ర పోరాటాలు చేస్తుంటాం. -మిగతా 2లో



## ఉపాధి కల్పనపై ప్రభుత్వ దృష్టి: మోదీ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 12)

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉపాధి కల్పనపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. గత 11 ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధించిందన్నారు. శనివారం నిర్వహించిన రోజ్‌గార్ మేలాలో అధికారులు 51 వేల నియామక పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. "సంక్షేమ పథకాల ద్వారా మా ప్రభుత్వం పేదలకు 4 కోట్లకు పైగా ఇళ్లు నిర్మించింది. 10 కోట్లకు పైగా కొత్త ఎల్‌పీజీ కనెక్షన్లు అందించింది. రూఫ్‌టాప్ సోలార్ వంటి కార్యక్రమాలతో లక్షల మందికి కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించింది. 25 కోట్లకు పైగా -మిగతా 2లో



## అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు: షర్మిల

వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల సమస్యలపై షర్మిల ఆందోళన

సీఓఏ అధికారులను కలిశానని షర్మిల వెల్లడి

సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీ వెళతామని స్పష్టీకరణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 012)

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) అధికారులతో భేటీ అయిన షర్మిల, విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆమె ఎక్స్ లో స్పందించారు. "కడప వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీఓఏ అధికారులను విజయవాడలో కలవడం జరిగింది. -మిగతా 2లో



## మోదీ హయాంలో విద్యావ్యవస్థ పరిస్థితి దారుణం: ఖర్గే

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 12)

మోదీ ప్రభుత్వ హయాంలో భారత విద్యావ్యవస్థ దారుణంగా తయారైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. పరీక్షా పే చర్చా.. ఎగ్జామ్ వారియర్స్ లాంటి ప్రచార కార్యక్రమాలతో అసలు వాస్తవాన్ని ప్రధాని దాస్తున్నారని విమర్శించారు. తాజాగా వెలువడిన ప్రభుత్వ సర్వేలోని అంశాలతో ఓ వీడియోను 'ఎక్స్'లో ఖర్గే పోస్టు చేశారు. విద్యార్థుల ప్రదర్శన కోవిడ్‌కు ముందు కంటే దారుణంగా ఉందన్న విషయం సర్వేలో తేటతెల్లమైందని ఖర్గే పేర్కొన్నారు. మూడో తరగతి చదువుతున్న విద్యార్థుల్లో కేవలం 55 శాతం మంది మాత్రమే 99 వరకు అంకెలను క్రమపద్ధతిలో చెప్పగలుగుతున్నారని.. రెండంకెల కూడికలు, తీసివేతలు కూడా చేయలేకపోతున్నారని సర్వే తెలిపింది. సర్వేలో అంశాలను చూస్తే.. విద్యార్థుల భవిష్యత్తు పట్ల మోదీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందన్న విషయం అర్థమవుతుందని ఖర్గే అన్నారు.



## జనాభా పెంపుదలపై
# త్వరలో ఉత్తమ విధానం

ఏపీలో 1.7 ఉంది. ఇది ఇలాగే కొనసాగితే వచ్చే 15 ఏళ్లలో రాష్ట్రంలో జనాభా మరింత తగ్గిపోతుంది. యువత తగ్గి.. వృద్ధులు పెరుగుతారు. దీనివల్ల భవిష్యత్తులో తలెత్తబోయే పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. జనాభా సమతుల్యత సాధించాలంటే సంతానోత్పత్తి రేట్ 2.1 ఉండాలి' అని సీఎం అన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవ సదస్సులో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. చిత్రంలో సుహాని జలోతా, ఎం.ప్రకాశమ్మ, సంజయ్‌కుమార్, పీయూష్‌కుమార్, మహేంద్రదేవ్, జలాలిన్ తాపసి, టి.కృష్ణబాబు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, రాజీవ్ ఆచార్య, సుబ్రమణ్యం

### ఎన్నో దేశాల్లో ప్రోత్సాహకాలు

జనాభా తగ్గిపోకుండా ఉండేందుకు కొన్ని దేశాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. జపాన్‌లో పిల్లలు స్కూలుకు వెళ్లే వరకు చైల్డ్ కేర్ సేవలు అందిస్తున్నారు. పిల్లల చదువుకు ఆర్థిక సాయం లేదా ఉచిత విద్యను అందిస్తున్నారు. ఎక్కువ సంతానం ఉంటే ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయం చేయడమో లేదా తక్కువ అద్దెకే ఇళ్లు ఇవ్వడమో చేస్తున్నారు. దక్షిణ కొరియాలో ప్రత్యక్ష నగదు బహుమతులు అందిస్తున్నారు. వివాహానికి, కాన్పులకు, ఐవీఎఫ్‌కు సాయం చేస్తున్నారు. సింగపూర్‌లో బేబీ బోనస్ స్కీమ్ కింద పుట్టిన ప్రతి శిశువు కోసం కొంత నగదు ఇస్తున్నారు. మ్యాచ్ సేవింగ్స్ కింద ప్రభుత్వ సొమ్ము జోడించి పిల్లల ఖాతాల్లో జమ చేస్తున్నారు. రష్యాలో రెండో బిడ్డను కంటే ఫ్రీ హెల్త్‌కేర్ కింద గర్భిణులకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. హంగేరీలో నలుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న వారికి జీవితాంతం ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు లభిస్తుంది. చైనాలో ఇద్దరు కంటే ఎక్కువ సంతానం ఉంటే రూ.12 లక్షల ఆర్థిక సాయం అందుతుంది. అదేవిధంగా మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఆలోచిస్తున్నాం' అని చంద్రబాబు వివరించారు.

### తెదేపా హయాంలోనే మహిళలకు న్యాయం

'కొందరు మగవాళ్లు పిల్లల పెంపకం బాధ్యత అంతా ఆడవాళ్లదే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. కానీ భార్యాభర్తలిద్దరూ పాలుపంచుకోవాలి. నిజానికి సాఫ్ట్‌వేర్ రంగంలో భర్తల కంటే భార్యల ఆదాయమే ఎక్కువ ఉంది. రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారు. మహిళా యూనివర్సిటీ పెట్టారు. ఇంటికే పరిమితమైన మహిళల కోసం నేను డ్వాక్రా, మెప్మా సంఘాలు పెట్టి ఆర్థికంగా చేయూత అందించాను. మహిళలకు కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. ఆర్టీసీ కండక్టర్లుగా నియమించాం. 2004కు ముందు సీఎంగా ఉన్నప్పుడు ఆనాటి పరిస్థితులను అనుసరించి జనాభా నియంత్రణకు ప్రోత్సాహకాలు ఇచ్చాం. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని చట్టాన్ని తెచ్చా. ఇప్పుడు ఇద్దరు కంటే ఎక్కువమంది పిల్లలు ఉన్నవారే స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా చట్టం తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది. జనాభా ఎప్పటికీ భారం కాదు.. అదే మనకు తిరుగులేని ఆస్తి' అని చంద్రబాబు తెలిపారు.

## 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారు.. వాళ్ల అరెస్ట్ చూపించలేదు... కోర్టులో ప్రవేశపెట్టలేదు: జగన్

హక్కులకు భంగం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు నిరంకుశ పాలనలో ప్రజల హక్కులు అణచివేయ బడుతున్నా యని దుయ్యబట్టారు. చట్టానికి లోబడి నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని జగన్ మండిపడ్డారు. "గుంటూరు మిర్చియార్డులో రైతుల పరామర్శకు వెళ్లినప్పుడు ఒక కేసు పెట్టారు. రామగిరిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లినప్పుడు తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై కేసు పెట్టారు. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళితే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్ట్ చేశారు. పల్నాడులో పోలీసు వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళితే ఐదు కేసులు నమోదు చేశారు. 131 మందికి నోటీసులు జారీ చేశారు. సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వెళితే ఐదు కేసులు పెట్టి 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారని జగన్ మండిపడ్డారు. వారిని అరెస్ట్ చేసినట్టు చూపించలేదని, కోర్టులో హాజరుపరచలేదని అన్నారు. తన ప్రతి పర్యటనలో అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి రైతులను రానీయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇందుకోసం పోలీసు వ్యవస్థను వాడుకోవడం సరికాదని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

## ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. జులై 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు. జులై 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్ కు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.

## కుర్చీ అంత ఈజీగా దొరకదు.. చిక్కితే వదలొద్దు: డీకే శివకుమార్

కుర్చీని సంపాదించడం అంత ఈజీ కాదు. ఒకవేళ దొరికితే మాత్రం ఆ అవకాశాన్ని వదులుకోవద్దు. అందులో కూర్చోవాలి. మీకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని కర్ణాటక డిప్యూటీ సీఎం వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలతో అక్కడున్నవారంతా నవ్వులు చిందించారు. అయితే, ఇందులో ఆయన అధికారం అనే పదాన్ని ఉపయోగించనప్పటికీ.. రాష్ట్ర రాజకీయాలను ఉద్దేశించే డీకే ఇలా మాట్లాడారంటూ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటినుంచే డీకే, సిద్ధరామయ్య ల మధ్య కుర్చీలాట మొదలైన సంగతి తెలిసిందే. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపికపై హస్తం పార్టీ తీవ్ర కసరత్తు చేసింది. చివరకు సీనియార్టీ, ఇతరత్రా అంశాలను దృష్టిలోపెట్టుకొని సిద్ధరామయ్యను హైకమాండ్ ఎంచుకుంది. అయితే, రెండున్నరేళ్ల తర్వాత ముఖ్యమంత్రి పీఠం మార్పు ఉంటుందని అప్పటినుంచే ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా దాన్నే విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల పలువురు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు బహిరంగంగానే దీనిపై వ్యాఖ్యలు చేశారు. దీనిపై డీకే, సిద్ధరామయ్య ఇద్దరూ స్పష్టతనిస్తూనే ఉన్నా.. రాజకీయం మాత్రం రసవత్తరంగా మారింది. అయితే, సిద్ధరామయ్యను గద్దె దించితే పార్టీ రెండుగా చీలిపోతుందని అధిష్ఠానం భయపడుతోంది. అందుకే.. ఆయనను కొనసాగించేందుకే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది.

## అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు: షర్మిల

గత ప్రభుత్వ హయంలో సీఓఏ అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు సర్టిఫికెట్లు రావడం లేదు. వందలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. సీఓఏ అనుమతులు లేకుండా లైసెన్సులు రావడం లేదు. విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ విద్యార్థుల కష్టాలు నేను ప్రత్యక్షంగా చూశా. ఆనాడు అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు. ఈ తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది.

రెండేళ్లుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదు. వెంటనే సీఓఏ అనుమతులు తీసుకొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాం. ఢిల్లీ స్థాయిలో సీఓఏను కలుస్తాం అని హెచ్చరించాం. ఒక నెల గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిద్దుతున్నాం అని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వైఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీకి వెళతామని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

## ఉపాధి కల్పనపై ప్రభుత్వ దృష్టి: మోదీ

ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. భారతదేశానికి తయారీ రంగం అతిపెద్ద బలం. గత 11 ఏళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ 5 రెట్లు పెరిగింది. మొబైల్ తయారీ యూనిట్లు దాదాపు 300కు చేరుకున్నాయి" అని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ రంగ ఉత్పత్తులపై అనేక మంది గర్వంగా చర్చించుకుంటున్నారని అన్నారు. ఇటీవల తన 5 దేశాల పర్యటన గురించి మోదీ ప్రస్తావిస్తూ.. భారతదేశ ప్రజాస్వామ్య బలాన్ని ప్రపంచం మొత్తం గుర్తించిందన్నారు.

## రష్యాకు 40శాతం ఆయుధాలు ఉత్తరకొరియా సరఫరా: ఉక్రెయిన

తమతో జరుగుతున్న యుద్ధంలో వాడే 40 శాతం ఆయుధాలు ఉత్తరకొరియా నుంచే రష్యాకు అందుతున్నాయని ఉక్రెయిన్ ఆరోపించింది.

ఉక్రెయిన్ మిలిటరీ ఇంటెలిజెన్స్ అధ్యక్షుడు కైరులా బుడనోవ్ ఈవిషయాన్ని బయటపెట్టారు. గతేడాది రష్యా అధ్యక్షుడు పుతిన్ , ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ ల మధ్య మిలిటరీ ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో భాగంగా ఉ.కొరియా అనేక బాలిస్టిక్ క్షిపణులు, ఫిరంగి వ్యవస్థలను మాస్కోకు చేరవేస్తున్నట్లు తెలిపారు. దీనికి బదులుగా రష్యా నుంచి పెద్దమొత్తంలో నగదు, టెక్నాలజీని ఉత్తరకొరియా పొందుతున్నట్లు వెల్లడించారు. ఈసందర్భంగా కాల్పుల విరమణ ఒప్పందం వీలైనంత త్వరగా జరగాలని బుడనోవ్ ఆశాభావం వ్యక్తంచేశారు.

యుద్ధంలో రష్యాకు బేషరతుగా మద్దతిస్తున్నట్లు కిమ్ ఇప్పటికే ప్రకటించారు. మిలిటరీ ఒప్పందం నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సైనిక సంబంధాలు తీవ్రంగా బలపడ్డాయి. ఈ క్రమంలో మరో 30 వేల మంది సైనికులను మాస్కోకు మద్దతుగా పంపేందుకు కిమ్ సిద్ధమైనట్లు ఇటీవల వార్తలు కూడా వచ్చాయి. గతేడాది కుర్స్క్ ప్రాంతంలోకి ఉక్రెయిన్ సేనలు చొచ్చుకురావడంతో.. నవంబర్‌లో దాదాపు 11,000 మంది సైనికులను కిమ్ ప్రభుత్వం పంపించింది.

ఇదిలాఉండగా.. రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య కాల్పుల విరమణ చేసేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. పలుమార్లు పుతిన్‌తోనూ ఫోన్లో మాట్లాడారు. అయినప్పటికీ ఈ చర్చలు ముందుకు సాగకపోవడంపై ఆయన అసంతృప్తికి గురయ్యారు. కాగా.. అమెరికా సైనిక ఆయుధ నిల్వలు తగ్గాయనే ఆందోళనల నేపథ్యంలో గతంలో ఆమోదించిన కీలక ఆయుధాల సరఫరాను అమెరికా ఉక్రెయిన్‌కు నిలిపివేసినట్లు గతంలో ట్రంప్ పేర్కొన్నారు. ఆ నిర్ణయంపై యూటర్న్ తీసుకున్న ట్రంప్ పుతిన్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నందున కీవ్‌కు ఆయుధాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

## జగన్ మనసులోని మాటలనే పేర్ని నాని, ప్రసన్న మాట్లాడుతున్నారు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 012)**

విజయసాయి భగవద్గీత శ్లోకాలు వల్లిస్తున్నారని ఎద్దేవా

151 సీట్లు గెలిచామనే మదంతో జగన్ ఇష్టానుసారం వ్యవహరించారని... దీంతో 11 సీట్లతో ప్రజలు ఆయనను లేవకుండా చేశారని టీడీపీ నేత దేవినేని ఉమ ఎద్దేవా చేశారు. చీకట్లో కన్నుకొట్టే తప్పుడు పనులు చేయడం వల్లే ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. తాజాగా పేర్ని నాని కూడా అలాంటి వ్యాఖ్యలే చేస్తున్నారని... ఏదైనా చేయాలంటే చీకట్లో కన్నుకొడితే అయిపోవాలని కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. సొంత పార్టీ కార్యకర్త సింగయ్యను కారుతో తొక్కించిన జగన్... ఆ తప్పును కప్పిపుచ్చేందుకు సింగయ్య భార్యను బెదిరించి తప్పుడు ప్రకటన ఇప్పించారని దేవినేని అన్నారు. సోదరి వరుస అయ్యే మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పట్ల ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను జగన్ ఖండించకుండా సమర్థించారని మండిపడ్డారు. జగన్ మనసులోని మాటలనే పేర్ని నాని, ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతున్నారని అన్నారు. కర్మఫలం అంటూ విజయసాయిరెడ్డి భగవద్గీత శ్లోకాలు వల్లిస్తున్నారని.... నీ దగ్గర పని చేసిన అధికారులే సిట్ విచారణలో నీ గుట్టు విప్పుతున్నారని దేవినేని ఉమా అన్నారు.

# మద్దిపాడులో సుపరిపాలనలో తొలి అడుగు

**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జులై 12)**



మండలంలోని వెల్లంపల్లి గ్రామ అంబేద్కర్ కాలనిలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కర పత్రాలను ప్రజలకు అందిస్తూ వారి సమస్యల గురించి అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరావు, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, జనసేన పార్టీ అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం, బీజేపీ అధ్యక్షులు రమణ, నియోజకవర్గ సలహాదారులు మండవ జయంత్ బాబు, మండల సెక్రటరీ మందపల్లి శ్రీనివాసరావు, పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్), గ్రామ మాజీ వైస్ సర్పంచ్ గడ్డం రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు ముచ్చు సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జి దేవబత్తిన ప్రసాద్, బత్తుల వాసుదేవరావు, పసుపులేటి శ్రీను, పసుపులేటి చిన్నాన్న, పమిడి బాలస్వామి, హరిత, గోరంట్ల చిరంజీవి, వడ్డింపూడి శ్రీనివాసరావు, ఎద్దు సురేష్, మండవ గోపి, పోకూరి శ్రీను, రామకృష్ణ, శివ కృష్ణ, దుగ్గినేని నరసింహారావు, నాగరాజు, బేతంపూడి రాము, కొర్రపాటి మాధవ, తదితరులు పాల్గొన్నారు.









## జనసేన రాష్ట్ర నాయకుడు బాలినేనితో మాజీ డిఆర్‌యుసిసి మెంబర్ ఎమ్ ఎన్ రెడ్డి భేటీ

మార్కాపురంలో పవన్‌కళ్యాణ్ పర్యటన విజయవంతం పై హర్షం వ్యక్తం చేసిన బాలినేని (తరువాయి 4లో...)

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రైతులు నిరుత్సాహపడకండి

## ప్రభుత్వం అండగా ఉంటుంది

కలెక్టర్, ఎమ్మెల్యే

బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోళ్లు వేగవంతం: కలెక్టర్,

కొత్తగా 18 పొగాకు కొనుగోలు కేంద్రాలు

రోజుకు 600 టన్నుల టార్గెట్

జోరుగా కొనసాగనున్న పొగాకు కొనుగోలు

పండుగుల్ల ఆకు కేజీకి

రూ.30-40 ధర నిర్ణయించే అవకాశాలు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 12) బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోళ్లను మరింత వేగవంతం చేసేందుకు బాపట్ల జిల్లా యంత్రాంగం పలు కీలక చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులతో శనివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, "రైతులు ఎలాంటి నిరాశకు లోనవవద్దని ప్రభుత్వం రైతు పక్షంలో నిలిచి (తరువాయి 4లో...)



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌చార్జి, జులై 12) ఎన్నికల్లో అలవిగాని హామీలివ్వడం గద్దెనెక్కాక వాటిని తుంగలో తొక్కి ప్రజల్ని మోస గించడం సీఎం చంద్రబాబుకు వెన్నతోపెట్టిన విద్య అని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు విమర్శించారు. శనివారం పట్టణంలోని బి కన్వెన్షన్ కళ్యాణ మండపంలో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త అన్నా రాంబాబు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా జిల్లా అధ్య క్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, నెల్లూరు జిల్లా పరిశీలకుడు జంకె వెంకటరెడ్డి. హాజరయ్యారు. 'రీ కాల్ చంద్రబాబూస్' మేనిఫెస్టో పేరుతో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ క్యూర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సమన్వయకర్త అన్నా రాంబాబు మాట్లాడారు. కూటమి సర్కార్ హామీల అమలులో ఘోరంగా విఫలమైందన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలకు తోడు మరో 143 పథకాలు అమలు చేస్తామని. సూపర్ సిక్స్ పేరిట ఇంకో ఆరు పథకాలు ఇస్తామని ఊరూరా ఊదర గొట్టారన్నారు. నమ్మి ఓట్లేసిన ప్రజలకు పంగనామాలు పెట్టారని దుయ్యబట్టారు. కూటమి సర్కార్ అధికారం చేపట్టి 13 నెలలు కావస్తున్నా ఏ ఒక్క పథక మైనా సక్రమంగా ప్రజలకు అందించ లేదన్నారు. సూపర్ సిక్స్ లేదు. సెన్సు లేదని ప్రజలకు అర్థమైందన్నారు. ఈ తప్పుడు హామీలపై ఇంటింటా వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమన్నారు. చంద్రబాబు మోసంతో ప్రతి కుటుంబం ఎంతో నష్టపోయిందొ లెక్కలతో ఇంటింటా వివరిద్దామన్నారు. ప్రతి గ్రామంలోనూ ఈ కార్యక్రమం విస్తృతంగా నిర్వహించాలని పార్టీ నాయకత్వానికి దిశా నిర్దేశం చేశారు. సంపాదన కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, సేవ చేయా అనే తపన, పట్టుదల,

# కూటమి పాలన... అడుగడుగునా దగా

హామీల అమలులో ఘోరంగా విఫలం

బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ పేరుతో ప్రచారం చేద్దాం

వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి,

మాజీ ఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు

రీ కాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో క్యూఆర్ కోడ్ పోస్టర్ల ఆవిష్కరణ




మార్కాపురం ప్రజలు చూపుతున్న ప్రేమా భిమానాల కోసం దృఢ నిశ్చయంతో పనిచేస్తానని అన్న రాంబాబు అన్నారు. గత ఎన్నికల్లో ప్రజా తీర్పు వ్యతిరేకంగా వచ్చినా ఎక్కడికీ వెళ్లకుండా మీ మధ్యనే ఉంటూ సేవ చేస్తు న్నానని గుర్తు చేశారు. అనంతరం వైసిపి జిల్లా పరిశీలకుడు బ్రహ్మానందరెడ్డి, నెల్లూరు జిల్లా పరిశీలికుడు జంకె వెంకట్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, స్టేట్ మైనార్టీ మాజీ చైర్మన్ షంషీర్ అలీబేగ్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చెంచిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, కోఆప్షన్ మెంబర్ గుంటక చెన్నారెడ్డి వనజాక్షి, మున్సిపల్ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, మండలాల కన్వీనర్లు, జడ్పిటిసిలు, సర్పంచులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



# ఓమ్ని హాస్పిటల్‌లో

# అడ్వాన్స్డ్ బ్రెయిన్ అండ్ స్పైన్ సర్జరీలు

(షణ్ముఖ వెలుగు, విశాఖపట్నం, జులై 12) న్యూరో నావిగేషన్, బ్రెయిన్ అండ్ స్పైన్ ఎండోస్కోపీ ద్వారా అడ్వాన్స్ పద్ధతిలో అతిచిన్న గాటుతో తక్కువ ఖర్చుతో శస్త్రచికిత్సలు చేస్తున్నట్లు ఓమ్ని హస్పటల్ ఎం డి డాక్టర్ రాధాకృష్ణ తెలిపారు. ఈ సంధర్బంగా డాక్టర్ తాళ్ళూరి ప్రశాంత్ మాట్లాడుతు ఈ శస్త్రచికిత్సలు గురించి వివరిస్తూ రోగి త్వరగా కోలుకోవటంతో పాటు ఖర్చు కూడా చాలా వరకు తగ్గుతుందని తెలిపారు. అలాగే శస్త్రచికిత్సకు సంభంధించిన సమస్య కూడా చాలా వరకు తగ్గించవచ్చునని తెలిపారు. ఇటివల రెండు అరుదైన శస్త్రచికిత్సలు ఈ న్యూరో నావిగేషన్ ద్వారా విజయవంతంగా చేసామని తెలిపారు. 20 రోజుల పాప బ్రెయిన్ కి సంభంధించిన స్కాన్స్, నీరు పరీక్షలో తెలియని పక్షంలో కేవలం అర సెంటి మీటర్ గాటుతో 3ఎంఎం పుర్రెను ఓపెన్ చేసి బయాప్సీకి పంపడం జరిగిందని తెలిపారు. ఇలా న్యూరో నావిగేషన్ ద్వారా ఖచ్చితత్వంతో మనము ట్యూమర్ బయాప్సీ, ట్యూమర్‌ని మొత్తం కూడా చిన్నగాటుతో నివారించవచ్చని తెలిపారు. ఇదే విధంగా ఈ న్యూరో నావిగేషన్ ద్వారా ఖచ్చితత్వంతో పదేళ్ళ పాపకి వంగిన నడుమును పూర్తిగా సరిచేయటం జరిగిందని, ఇలాంటి సర్జరీలు ఇంతక ముందు చేపించుకోవాలంటే పక్క రాష్ట్రలకు వేల్లెవారని కాని ఇప్పుడు అ సమస్యలేదిని పూర్తిగా అత్యదినిక టెక్నాలజీతో ఇక్కడే చేసి విజయవంతం చేసామని తెలిపారు. సాదారనంగా ఇటువంటి అరుదైన శస్త్రచికిత్సలు చాలా సమస్యతో కూడుకున్నవని, కానీ ఈ న్యూరో నావిగేషన్, న్యూరో మానిటిరింగ్, న్యూరో ఎండోస్కోపీ ద్వారా చాలా వరకు సమస్యలను నివారించవచ్చన్నారు.







# రైతులు నిరుత్సాహపడకండి ప్రభుత్వం అండగా ఉంటుంది

ప్రతి రైతు పండించిన పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని " స్పష్టం చేశారు. రైతులు అపోహలకు లోనవకూడదని, సరైన సమాచారం కోసం మండల, జిల్లా స్థాయి అధికారులను సంప్రదించాలని సూచించారు.

**కొత్తగా 18 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..**

ఇప్పటివరకు జిల్లాలో ఆరు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండగా జూలై 14న మరో మూడు కేంద్రాలు చిన్నగంజాం, మార్టూరు, అడుసువల్లిలో జూలై 16న సంతమాగులూరు, తమ్మవరం లో మొత్తం ఐదు నూతన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు. వచ్చే వారంలోనే మరో ఏడు కేంద్రాలను ప్రారంభించుటకు అధికారులు సన్నహాలు సిద్ధం చేశారు. మొత్తం 18కేంద్రాలు అందుబాటులోకి వస్తే రోజుకు సగటున 600 టన్నుల పొగాకు కొనుగోలు లక్ష్యంగా అధికారులు పొగాకును కొనుగోలు చేయనున్నారు . రైతులకు షెడ్యూల్ వివరాలు నెల ముందుగానే ఫోన్ మెసేజ్ ద్వారా చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో స్టాక్ నిల్వ సమస్యలు తలెత్తకుండా తగిన గిడ్డంగుల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో 24 గంటల భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు రెవిన్యూ మరియు పోలీస్ పర్యవేక్షణ తప్పనిసరి అని కలెక్టర్ తెలిపారు. జూలై 16న ప్రైవేట్ బయర్లతో కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకు స్టాక్‌కు ఆడిట్ విధానాన్ని అమలు చేయనున్నారు. రైతుల వద్ద నుండి ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేసి ప్రభుత్వానికి విక్రయిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని, అలాంటి చర్యలకు పాల్పడే అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటమురళి హెచ్చరించారు. పండుగుళ్ల ఆకు కొనుగోలుపై అధికారులు త్వరలోనే ప్రత్యేక నిర్ణయం తీసుకోనున్నారు.రైతులకు న్యాయమైన ధరల కోసం కేజీకి రూ.30 నుంచి రూ. 40 వరకు నిర్ణయించే అవకాశముందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డియం కరుణ శ్రీ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, మార్కటింగ్ శాఖ ఏడి రమేష్, ఆర్డీవోలు గ్లోరియ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన రాష్ట్ర నాయకుడు బాలినేనితో మాజీ డిఆర్‌యుసిసి మెంబర్ ఎమ్ ఎన్ రెడ్డి భేటీ

(షణ్ముఖ వెలుగు, హైదరాబాద్, జులై 12)

మాజీ మంత్రి, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి ని హైదరాబాదులోని ఆయన నివాసంలో మార్కాపురం పట్టణానికి చెందిన సినీనటుడు, మాజీ డిఆర్‌యుసిసి మెంబర్ ఎమ్ ఎన్ రెడ్డి(ముమ్మడి నరసింహారెడ్డి) శనివారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ మధ్య కాలంలో డిప్యూటీ సియం పవన్‌కళ్యాణ్ మార్కాపురం పర్యటన విజయవంతం కావడం పై హర్షం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లాలో జరుగుతున్న రాజకీయ అంశాల పైన, భవిష్యత్తులో జిల్లాలో చేపట్టబోయే కార్యక్రమాల పైన ఆసక్తికర చర్చ జరిగినట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరకాలంలో అనేక చారిత్రాత్మక నిర్ణయాలను తీసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని తెలిపారు. ఈ కీలక భేటీలో మాజీ డిఆర్‌యుసిసి మెంబర్ ఎమ్ ఎన్ రెడ్డి, అన్వర్ హుస్సేన్, జోసెఫ్, నాగరాజు, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# డిజె సౌండ్స్ షాప్ ప్రారంభోత్సవంలో దామచర్ల సత్య

(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 12)

కొండపిలోని పొదిలి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన డిజె సౌండ్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతనంగా ఏర్పాటును షాపు దినదినంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపి మండల నాయకులు పాల్గొన్నారు.



# కూటమి పాలన... అడుగడుగునా దగా





# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)

జులై 12వ తేదీ అర్ధరాత్రి నుండి మున్సిపాలిటీ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక ఒంగోలు మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఇంజనీరింగ్ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ యూనియన్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసరావు సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి పి మహేష్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా జూలై 12వ తేదీన అర్ధరాత్రి నుండి విధులు బహిష్కరణ చేసి సమ్మె చేయటం కోసం సన్నద్ధం అయ్యారని తెలియజేశారు గత ఎనిమిది సంవత్సరాల నుండి అతి తక్కువ వేతనాలు తోటి చాలీచాలిక వేతనాలతోటి ఆర్థిక ఇబ్బందులతోటి విధులు నిర్వహిస్తున్నారు గత ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి సమ్మెని ఆపడం జరిగింది గత ప్రభుత్వం సమ్మె కాలంలో ఒప్పందానికి జీవోలు ఇవ్వాలని మరియు ఇంజనీరింగ్ కార్మికులకి వేతనాలు పెంచాలని గత సంవత్సర కాలం నుండి ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది రాష్ట్రవ్యాప్తంగా అనేక దఫాలుగా అధికారుల్ని ప్రజాప్రతినిధుల్ని ఇంజనీర్ కార్మికులకు వేతనాలు పెంచాలని రాయబారాలు నడపడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం అధికారులు కాలయాపనతోటి నేటి కూడా వేతనాలు పెంచుతామని గాని స్పష్టమైన హామీ గాని చెప్పలేదు జీవో నెంబర్ 37 ప్రకారం వేతనాలు ఇవ్వాలని కమాన్ పనికి సమానం అమలు చేయాలని షర్తులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని గత సంవత్సరం సమ్మె కాలంలో గత సమ్మె కాలంలో ఒప్పందంలోకి జీవోలు ఇవ్వాలని తదితరు డిమాండ్ల కోసం జరిగే సమ్మెని ఇంజనీరింగ్ కార్మికులందరూ పాల్గొని పిలుపునిచ్చారు ,ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెలోకి వెళ్తున్నారని తెలియజేశారు జులై 12వ తేదీ అర్ధరాత్రి నుండి ఇంజనీరింగ్ కార్మికులు విధులు ఆపేస్తారని సమ్మెను జయప్రదం చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి నరసింహ, టి విజయమ్మ, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు కే వెంకట్రావు, జానయ్య, జాలయ్య, మోహన్‌రావు, ప్రతాప్, నరసింహ, శ్రీదేవి, లక్ష్మీప్రసన్న, శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# పేద విద్యార్థిని చదువు కోసం ఎమ్మెల్యే ఇంటూరి ఆర్థిక సహాయం

## ఇస్లాం దూదేకుల కమిటీ 25 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థి అర్షియాజ్‌కు అందజేత

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 12)

కందుకూరు మండలం ఓగూరు గ్రామానికి చెందిన పేద విద్యార్థిని షేక్ అర్షియాజ్‌కు చదువుకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అందజేశారు. ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో విద్యార్థిని అర్షియాజ్, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతిలో 600కి 577 మార్కులు సాధించి మండలంలో రెండవ స్థానం పొందింది. ఆమె ప్రతిభకు గుర్తింపు లభించి నూజివీడు ట్రిబుల్ ఐటీలో ఉచిత సీటు లభించింది. కానీ కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉండడంతో చదువును కొనసాగించలేని పరిస్థితిని గుర్తించిన ఎంబీఏ నాగూర్ బాబు, ఇస్లాం దూదేకుల కమిటీ (కువైట్–ఇండియా, రాజంపేట) వారి ద్వారా విద్యార్థి చదువుకు రూ.25,000 ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి చేతుల మీదుగా కందుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం అందించిన ఇస్లాం దూదేకుల కమిటీ సభ్యులను అభినందించారు. విద్యార్థి అర్షియాజ్ చదువు కోసం ఎల్లప్పుడూ తన సహాయ, సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. విద్యార్థిని అర్షియాజ్ మాట్లాడుతూ, ఈ ఆర్థిక సహాయం నా ఉన్నత విద్యాభ్యాసానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, నాకు సహాయం చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఇస్లాం దూదేకుల కమిటీ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ నాగూర్ బాబు, నరసింహారావు, రామకృష్ణ, జిల్లెలముడి మస్తాన్, ఖాదర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ హర్షిణి అధ్యాపకునికి డాక్టరేట్ ప్రధానం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)

శ్రీ హర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో రసాయనశాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న ఎల్ రవికాంత్‌రెడ్డికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఫైటో కెమికల్ అనాలసిస్, సింథసిస్ క్యారెక్టరైజేషన్, యాంటీ బ్యాక్టీరియల్ యాక్టివిటీ, బయోలాజికల్ అప్లికేషన్స్ ఆఫ్ మెటాలిక్ (సిల్వర్, కాపర్ ఆక్సైడ్, జింక్ ఆక్సైడ్) నానో పార్టికల్స్ ఆఫ్ యుఫర్ బియా సర్పెన్ లీఫ్ ఎక్స్ట్రాక్ట్ అను పరిశోధన గ్రంథమును సమర్పించినందుకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. పీహెచ్‌డీ సాధించిన రవికాంత్‌రెడ్డిని కాలేజీ డైరెక్టర్ గోరంట్ల రవికుమార్, సెక్రటరీ కరస్పాండెంట్ కవిత, కాలేజీ డీన్ ఆంజనేయులు, జీఎం శివరామ్, పీజీ ప్రిన్సిపాల్ శ్రీనివాసులరెడ్డి, ఏవో ర్యాంకర్ శ్రీను, క్యాంపస్ ఇంచార్జ్ ధీరేష్ , ప్రతాప్, అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది తమ అభినందనలు తెలిపారు.

# చిన్నారి లక్షిత్ మృతి సహజ మరణమా లేక హత్య?

**రెవెన్యూ అధికారుల జాడ ఎక్కడ. ఎంఆర్ పిఎస్ నాయకులు**

**లక్షిత్ మృతిపై అనుమానాలు తొలిగేది ఎప్పుడు**

**ఎంఆర్‌పిఎస్ నాయకులు షాలేంరాజు, జయరాజ**





**(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 12)**

కంభం మండలం లింగోజిపల్లెలో మూడు సంవత్సరాల చిన్నారి పొదిలి లక్షిత్ దీనస్థితిలో ఊరి బయట మృతిచెందిన ఘటన మరువలేనిది. ఇందులో భాగంగా ఎంఆర్ పిఎస్ నాయకులు షాలేంరాజు, జయరాజ్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల చిన్నారి లక్షిత్ మృతి పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారి లక్షిత్ మృతి సహజమరణం అయి ఉంటే రెండురోజులు ఊరువాడ కలిసి పోలీసుల సహాయంతో డ్రోన్ కెమెరాలు పోలీస్ జగిలాలు గాలించినప్పుడు లక్షిత్ మృతదేహం ఎందుకు కనబడలేదు అని పోలీసులను ప్రశ్నించారు. లక్షిత్ ని పతకం ప్రకారమే హత్య చేసినట్లు అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మాకే కాదు లక్షిత్ తల్లితండ్రులకు, బంధువులకు, స్థానిక ప్రజలకు అందరికి అనుమానాలు ఉన్నాయని సహజమరణం అయివుంటే అప్పుడే చిన్నారి మృతదేహం కనబడేదని కాని ఎక్కడైతే అందరూ వెతికారో అదే చోట రెండురోజుల తరువాత లక్షిత్ మృతదేహం అక్కడికి ఎలా వచ్చిందని ఎవరో దుర్మార్గులు ఆ చిన్నారిని రెండురోజులు నీళ్లు ఆహారం ఇవ్వకుండా చేసి హత్యచేసి లక్షిత్ మృతదేహాన్ని అక్కడ పడేసి వెళ్లినట్లుగా సందేహాలు వ్యక్తం అవుతున్నాయని, పోస్టుమార్టం అనేది రెవిన్యూ అధికారుల సమక్షంలో జరగాలని అసలు అక్కడ రెవిన్యూ అధికారుల జాడలేదని అంతేకాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తి వివరాలు తెలుసుకోకుండా అడవిలో ఆకలిదప్పికతో లక్షిత్ చనిపోయాడు అని చెప్పడం చాలా బాధాకరం అని ఏది ఏమైనా చిన్నారి లక్షిత్ మృతిపై ఉన్న అనుమానాలు పోలీసులు తేల్చాలని అలాగే చిన్నారి లక్షిత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు.

**ముఖ్యమంత్రికి ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారు**

**జయరాజ్ :** మూడు సంవత్సరాల చిన్నారి లక్షిత్ మృతి అనేక అనుమానాలకు దారితీస్తుందని ఊరి బయట పంటపొలాలలో లక్షిత్ మృతదేహం చూసి ఎంతో ఆవేదనకు లోనయ్యామన్నారు. ఇంత చిన్నవయస్సు కలిగిన చిన్నారి లక్షిత్ మృతికి గల కారణాలు ఇంకా తెలియకపోవడం సంభంధిత అధికారుల నిర్లక్ష్యంగా భావిస్తున్నామన్నారు. ఇందులో రెవిన్యూ అధికారుల జాడ లేకపోవడానికి కారణమేమిటో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని అందువల్లనే ముఖ్యమంత్రి చిన్నారి లక్షిత్ అంగన్వాడీ కేంద్రం నుండి తప్పిపోయి ఆకలి దప్పికతో ఎక్కడో అడవిలో చనిపోయాడని చెప్పినట్లు తెలుస్తుందన్నారు. అసలు ఇక్కడ అడవి ప్రాంతం లేదని, లక్షిత్ ది సహజమరణమా లేక హత్య అనేది పోలీసులు తొందరగా తేల్చాలని డిమాండ్ చేశారు.

# కార్మికుల, కర్షకుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుంది

**ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వై ఎస్ షర్మిలా రెడ్డి**







**(షణ్ముఖ వెలుగు, విజయవాడ, జులై 12)**

కార్మికుల, కర్షకుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుందని ఏపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల రెడ్డి అన్నారు. శనివారం విజయవాడలోని ఆంధ్రరత్న భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన అసంఘటిత కార్మికులు , ఉద్యోగుల (కేకేసి) రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మొదటి రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధులు షేక్ మస్తాన్ వలి, షేక్ సైదా, కిరణ్ కుమార్ రెడ్డి, విజయవాడ నగర అధ్యక్షులు నరహరి శెట్టి నరసింహారావు, బొడ్డు సతీష్, అయ్యప్ప తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోని కేకేసి విభాగం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కార్మికుల, కర్షకుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుంది అని తెలిపారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో వివిధ రంగాల కార్మికులకు, కర్షకులకు అండగా నిలుస్తూ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన మేలును ప్రతి ఒక్కరికి కేకేసి ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా గ్రామస్థాయి నుండి గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉన్న అన్ని కమిటీలను వీలయినంత త్వరగా పూర్తి చేయాలన్నారు. పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధులు షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆదేశాలను తుంగలో తొక్కుతూ కార్మికులకు కష్టానికి తగ్గ జీతాలను ఇవ్వకుండా కార్పొరేట్ శక్తుల తొత్తులుగా మారాయి అన్నారు. సమస్య ఎక్కడున్నా కార్మికులకు కర్షకులకు కేకేసి ద్వారా అండగా నిలుస్తూ వారి సమస్యల ఉద్యమించాలన్నారు. అదేవిధంగా షేక్ సైదా మాట్లాడుతూ కేకేసి అనగా కార్మికులకు, కర్షకులు అండగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్. ప్రభుత్వం ద్వారా పనికి తగ్గ వేతనాన్ని ఇచ్చేలా ఉద్యమిస్తూ కార్మికుల్లో, కర్షకుల్లో ఒక భరోసా నింపే దిశగా పోరాటం చేయాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకట కృష్ణా రెడ్డి మాట్లాడుతూ కేకేసి విభాగంలో ఇటీవల నూతనంగా నియామకైనా కమిటీలతో చర్చించారు వారి నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా గ్రామ మండల నియోజకవర్గ జిల్లాల రాష్ట్రస్థాయిలో కమిటీలను వేలనంత త్వరగా పూర్తిచేసి కేకేసి విభాగం కేకేసి ద్వారా కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ కేంద్రంలో ప్రధాన మంత్రి గా రాహుల్ గాంధీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా షర్మిలమ్మ ను ముఖ్యమంత్రిగా చేసుకునేలా ప్రతి ఒక్కరూ కష్టపడి వారి బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. కష్టపడే వారికి కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఎమ్మెల్యే, యం.పి.లుగా మంచి అవకాశాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేకేసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శులు యం.యం.డి.ఇమామ్, ప్రభాకర్ జిల్లా చైర్మన్లు, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యదర్శులు, సోషల్ మీడియా కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# వాటర్ పైప్ లైన్ నిర్మాణానికి శంకుస్థాపన

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)**



ఒంగోలు కర్నూలురోడ్డు ఫ్లై ఓవర్ నుంచి శ్రీరామ్ కాలనీ వరకు 94 లక్షలతో ఏర్పాటు చేయనున్న డిఐ వాటర్ పైపు లైన్ నిర్మాణానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు శంఖుస్థాపన చేశారు. ఈ పైపు లైన్ పూర్తి అయితే 43, 44, 45 డివిజన్ల పరిధిలోని ప్రజలకు తాగునీటి సమస్య తీరనుంది. గత ప్రభుత్వానికి 151 సీట్లు ఇచ్చి ప్రజలు అధికారాన్ని అప్పగిస్తే జగన్మోహన్‌రెడ్డి వారిని మోసగించారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెలేయ



దామచర్ల జనార్ధన్ రావు ధ్వజమెత్తారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలనను అందిస్తుంటే వైకాపా నేతలు విమర్శించడాన్నీ దామచర్ల తీవ్రంగా ఖండించారు. ఒంగోలులోని 44, 45 డివిజన్లలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ముగించిన అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. నవరత్నాల పేరుతో ప్రజలను మోసగించింది మీరు కాదా, కల్తీ మద్యం వికరించి లక్షలాదిమంది ప్రాణాలు తీసింది మీరు కాదా అని గత వైకాపా ప్రభుత్వంపై దామచర్ల నిప్పులు చెరిగారు. మీ నిర్వాకం కారణంగా 11 సీట్లకు పరిమితం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, టిడిపి నగర అధ్యక్షులు బండారు మదన్, 44, 45 డివిజన్ల అధ్యక్షులు, కాంట్రాక్టర్ ఈధర విష్ణు పాల్గొన్నారు.

# కరేడు గ్రామ ప్రజలకు ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ మద్దతు

**రాష్ట్ర కో ఆర్డినేటర్ బక్క పరంజ్యోతి**





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 12)**

పచ్చని పైరులతో కొబ్బరి నీళ్లు వంటి భూగర్భ జలాలతో కరువు కాలంలో కూడా వరి పండే పొలాలతో ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన మామిడి తోటలతో ప్రశాంతంగా బతుకుతున్న ప్రజలపై అభివృద్ధి పేరుతో మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు ప్రారంభమైందని కరేడు గ్రామ ప్రజలకు ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని ఆ గ్రామాల్లో పర్యటించి మద్దతు తెలియజేసిన ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ బక్కా పరంజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో 139 బీ.సి కులాల చైర్మన్ మిరియం శ్రీనివాస్‌రావు, ఏఐబీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరణికోట లక్ష్మీనారాయణ, ఏఐబీఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి వెంకటస్వామి, ఏపీ గిరిజన సమన్వయ కమిటీ కన్వీనర్ పేరం సత్యం, ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ నాయకులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఫైనాన్స్ బిల్ 2025ను వెంటనే రద్దు చేయాలి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 12)**



ఫైనాన్స్ బిల్ 2025ను రద్దు చేయాలని పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఏ బాదుల్లా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొదిలి పెన్షనర్ల భవనంలో శనివారం జరిగిన పెన్షనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బిల్లు అమలు జరిగితే కొత్త పెన్షన్లు, పాత పెన్షన్ మధ్య వ్యత్యాసం ఏర్పడి పాత పెన్షనర్లు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. పొదిలి, మర్రిపూడి, కొనకనమిట్ల మండలాల విశ్రాంత ఉద్యోగుల సమావేశం పొదిలి పెన్షనర్ల భవనంలో ఏ బాదుల్లా అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి షేక్ మదార్‌వలి మాట్లాడుతూ ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్, స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ వారి ఆదేశాల ప్రకారం 15వ తేదీన ఒంగోలులో కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. పెన్షనర్ల సమస్యలు, డిమాండ్ల గురించి వివరించారు. పెన్షన్ వెలివేషన్ అమెండ్మెంట్ ( ఫైనాన్స్ బిల్ 20 25) బిల్లు రద్దు చేయాలి, కేంద్రంలో 8వ పే కమిషన్, రాష్ట్రంలో 12వ పే కమిషన్ వెంటనే నియమించాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

## పేదరికం లేని సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





### సుపరిపాలనకు చిరునామా కూటమి పాలన
### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 12)**

పేదరికం లేని సమాజ నిర్మాణం కోసమే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఉలవపాడు మండలం ఉలవపాడు పంచాయతీ అంబేద్కర్ నగర్‌లో శనివారం జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పెన్షన్ పెంపుదల ఉచిత గ్యాస్ సిలిండర్ తల్లికి వందనం, పథకాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకుంటే వారి జాబితాను సిద్ధం చేయాలని పార్టీ నాయకులకు ఆదేశించారు. రాష్ట్రంలో పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని అందులో భాగంగానే గత ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల వద్దకే వెళ్లి అందిస్తున్నారన్నారు. ఒకవేళ అందని వారు ఉంటే ఏ కారణం చేత అందలేదన్న విషయం పై విచారణ జరిపి సంక్షేమ పథకాలు అందజేసే విధంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకునే కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వం పనితీరుపై హర్షం వ్యక్తం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు తెలియజేశారు. ఉలవపాడు పంచాయతీని మోడల్ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు శాయశక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి ఉలవపాడు పంచాయతీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగ ల్లు సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరుతోటి గిరి, ఎంపీటీసీ యలమందమ్మ, అంచు పోగు వాసు, బొడ్డు ప్రసాద్ తొట్టెంపూడి మాల్యాద్రి, దగ్గు మాటి రజిని,చింతల సింగయ్య, దాసరి వెంకటరావు పాలేటి నారాయణస్వామి, సన్ని బోయిన ప్రభావతి జంగాల కోటేశ్వరమ్మ బెల్లంకొండ సుభరత్తమ్మ వాయల జాలమ్మ, కట్టా కృష్ణ, అమ్మనబ్రోలు రమేష్ అమ్మనబ్రోలు మాధవ ఓగోబోయిన యానాది, మాల్యాద్రి కోటు బాలయ్య, జంగాల శివప్రసాద్, ఎస్కే ఖాదర్బాషా ఎస్కే బాబు బడితల శివప్రసాద్, బత్తిన ప్రసాద్, బడితల సాంబయ్య, బెల్లం కృష్ణమోహన్ పోలుబోయిన శ్రీను, మద్దసాని మహేంద్ర ,మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఉద్యోగ అవకాళాల పై గెస్ట్ లెక్చర్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)**

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతిక పరిజ్ఞానం, ఉద్యోగావకాశలపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. కళాశాలలోని రామానుజన్ సెమినార్ హాల్‌లో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి తెలియజేశారు. చెన్నైకి చెందిన వీఐ మైక్రోసిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి. విజయరాజేశ్వరన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా నాలుగో సంవత్సరం చదువుతున్న ఈసీసీ, ఈఈఈ విద్యార్థులకు ఇండస్ట్రీ 4.0, డిజిటల్ ట్విన్ సాంకేతిక పరిజ్ఞానం, సైమన్స్ కామస్, సిమిత్ పీఎల్‌సీ లాట్, 2050 లాట్ ఏఐ, ఏఆర్, వీఆర్‌లను పరిశ్రమల్లో ఎలా ఉపయోగిస్తారో వివరించారు. అంతేగాక ఈ టెక్నాలజీలకు సంబంధించి ఉద్యోగ అవకాశాలను కూడా తెలియజేశారు. అనంతరం ఈఈఈ, ఈసీఈ విద్యార్థులకు ప్లేస్ మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ గెస్ట్ లెక్చర్ తమకి ఎంతగానో ఉపయోగపడిందని, సరికొత్త విషయాలు తెలుసుకోవడంతో పాటు ఉద్యోగ అవకాశాలు పొందామని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్యమెహర్, కళాశాల ఇంటర్నేషనల్ అఫైర్స్ డైరెక్టర్ డాక్టర్ జాఫర్, ఈసీసీ హెచ్ వోడీ డాక్టర్ హిమబిందు, డాక్టర్ నవనీత కృష్ణన్, తదితరులు పాల్గొన్నారు.

## చాలా సంతోషంగా ఉన్నాం
## ఎమ్మెల్యే దామచర్లతో డివిజన్ ప్రజలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)**

చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో తామంతా చాలా సంతోషంగా ఉన్నామని ఒంగోలు నగరంలోని 44, 45 డివిజన్లకు చెందిన ప్రజలు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుకు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఎంఎల్ఏ దామచర్ల 44, 45 డివిజన్లలో ఇంటింటికి తిరిగి సుపరిపాలన గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా పోలేరమ్మ దేవస్థానంలో దామచర్ల ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం కింద తమ పిల్లలకు డబ్బులు పడ్డాయని ఎంఎల్ఏకి తెలిపారు. సామాజిక భద్రత పింఛన్లు అందుతున్నాయని పలువురు దామచర్లకు తెలిపారు. ఎంఎల్ఏ ఇంటింటికి తిరిగే సమయంలో వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కొంతమంది తమకు తాగునీరు సరిగా రావడం లేదని ఎంఎల్ఏ దృష్టికి తీసుకురాగా, కొత్త పైపు లైన్లు వేస్తున్నామని త్వరలోనే నీటి సమస్య తీరుతుందని హామీ ఇచ్చారు. డ్రైనేజ్ సమస్య గురించి కొందరు చెప్పగా, వెంటనే సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులను దామచర్ల జనార్దన్ రావు ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట నగర కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, టీడీపీ నగర అధ్యక్షుడు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడపాటి వెంకట్,44 వ డివిజన్ అధ్యక్షులు యాదాల రాధాకృష్ణమూర్తి, 45వ డివిజన్ అధ్యక్షులు చెంచు రెడ్డి, బీరం అరుణరెడ్డి, బూత్ కన్వీనర్లు ఉన్నారు.





### సూపరిపాలన తొలిడుగు కార్యక్రమంలో ఏపీ మార్రిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య





**(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, జులై 12)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సుపరిపాలనలో తొలి అడుగు తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామాచర్ల సత్య పార్టీ కార్యకర్తలతో కలిసి మద్దిపూడి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కర పత్రాలు పంచారు. మీకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి పనులు చేసిందని ఇకముందు ఏమేమి అభివృద్ధి పనులు చేయబోతుందో వివరించారు. పేదలకు ఇల్లా స్థలాలు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, దీపం-2 పథకం కింద అర్హులైన వారికి ఏడాదికి మూడు సిలిండర్లు ఫ్రీగా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయుకులు ప్రజలు పాల్గొన్నారు.

# సమాజానికి మంచి మెసేజ్ ఇవ్వాలనే ఉద్దేశంతో సినిమా తీసాం

## ఉప్పు రమేష్



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 12)
కందుకూరు ప్రాంతం వాసి తీసిన వీడే మన వారసుడు సినిమా ఈ నెల 18న విడుదలవుతున్న సందర్భంగా పట్టణంలోని శనివారం ఆదిత్య గ్రాండ్ రెస్టారెంట్లో సినీ ప్రమోషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పట్టణ ఎస్సై శివ నాగరాజు ఈ కార్యక్రమాన్ని ఉద్యేశించి ఎస్సై మాట్లాడుతూ సినిమాతో పాటు మంచి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న ఉప్పు రమేష్‌ను అభినందించారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదం జరిగినప్పుడు తలకు తీవ్ర గాయాలు కావడంతో అనేకమంది చనిపోతున్నారని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సినిమా విజయవంతం కావాలని ఉప్పు రమేష్ కు సినిమా యూనిట్ సభ్యులందరికీ శివ నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్మాత, దర్శకుడు, హీరో రమేష్ మాట్లాడుతూ డబ్బు సంపాదన కోసం సినిమా రంగంలోకి రాలేదని తన ద్వారా సమాజానికి మంచి జరగాలని ఉద్దేశంతో సినిమా తీసినట్లు తెలిపారు. సినిమాలో ముఖ్యంగా మూడు అంశాలను ప్రస్తావించినట్లు తెలిపారు.రైతుల కష్టాలు,



బాల్యవిహాలు, విద్యార్థుల చెడు ప్రవర్తన కు ఎలా ఆకర్షితులవుతున్నారు అనే అంశాలను ప్రధానంగా ప్రస్తావించినట్లు తెలిపారు. మా సినిమా ద్వారా సమాజానికి మంచి మెసేజ్ ఇవ్వాలని ఉద్దేశంతో సినిమా తీసినట్లు తెలిపారు. సినిమా ను కందుకూరు, సింగమనేని పల్లె, కోవూరు ప్రాంతాలలో సినిమా తీసినట్లు తెలిపారు. ఈనెల 18వ తేదీన కందుకూరులోని



కోటేశ్వర థియేటర్, పోకూరు, గుడ్లూరు థియేటర్లలో సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు. నటుడు ఆనంద్ భారతి మాట్లాడుతూ ఈ సినిమాను తాను చూశానని ఎలాంటి అనుభవం లేకుండా ఉప్పు రమేష్ ఈ సినిమా తీయడం ఆశ్చర్యానికి గురి చేసిందని సినిమా చాలా బాగా వచ్చిందని అన్నారు. ఈ సినిమాలో తాను కూడా ఒక క్యారెక్టర్ వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు శర్వాణిమోహన్, కిషోర్, వెంకటేష్, రజిని, తదితరులు పాల్గొన్నారు.





# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)
నగరంలోని పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన ఆర్థిక సహాయ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అందించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్‌రావు మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రిత్యా ఆసుపత్రిలలో వైద్య సహాయం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, లబ్దిదారులకు కొంత మేర ఆర్థిక సహాయం మంజురుచేయడం జరుగుతోందని, అందులో భాగముగా ఈ రోజు నియోజకవర్గంలో 45 మందికి 77 లక్షల 33 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో లబ్దిదారులకు పంపిణి చేయడం జరిగినది తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు బండారు మదన్, రాచర్ల వెంకట్రావు, బోడపాటి వెంకట్, తదితరులు ఉన్నారు.

# యర్రగొండపాలెంలో సుపరిపానలో తొలి అడుగు

## పాల్గొన్న వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జులై 12)
యర్రగొండపాలెం పట్టణంలోని ఇజ్రాయెల్ పేట పరిధిలో సుపరిపాలనలో తొలి ఏడాది సందర్బంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారు. సుపరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృది కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ లక్ష్యం

## విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న ప్రకాశం జిల్లా పోలీసులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)
శాంతి భద్రతల పరిరక్షణ , నేర నియంత్రణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన రోడ్డు మార్గాలు, రద్దీ ప్రాంతాలు, ముఖ్య కూడళ్ళు, ప్రజలు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో 'విజిబుల్ పోలీసింగ్' నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించడమే కాకుండా, మోటార్ వాహనాల చట్టం ప్రకారం నిబంధనలు పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తూనే హెల్మెట్/సీటు బెల్టు ధరించకపోవడం, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటి తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై ఎం.వి చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నారు. పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా, పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా విజిబుల్ పోలీసింగ్ కొనసాగిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు, గంజాయి వంటి మాదకద్రవ్యాల రవాణా జరగకుండా నిరంతర వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.







# కృష్ణాపురం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 12)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఉలవపాడు మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో శనివారం రోజున పంచాయతీ సర్పంచ్ మందాడి హనుమంతరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి మీకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి పనులు చేసిందని ఇకముందు ఏమేమిఅభివృద్ధి పనులు చేయబోతుందో వివరించారు. తల్లికి వందనం, దీపం-2 పథకం కింద అర్హులైన వారికి ఏడాదికి మూడు సిలిండర్లు ఫ్రీగా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మందాడి హనుమంతరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు చక్రవర్తుల విజయ్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు నక్క మస్తాన్, వినోద్ కుమార్ ,రవీంద్ర, పవన్, గంగాద్రి, రామకోటయ్య, శేషయ్య మహేష్, ప్రేమ కుమార్, శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు - బైక్ ఢీ..ఒకరు మృతి

ఒంగోలు, కర్నూలు జాతీయ రహదారిపై సంఘటన
సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 12)**
మండలంలోని కాటూరివారిపాలెం, అగ్రహారం మధ్యలో జాతీయ రహదారిపై ఒంగోలు నుంచి మార్కాపురం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, పొదిలి నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న బైక్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోటారు సైకిలిస్ట్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు మర్రిపూడి మండలం శివరాయునిపేట గ్రామానికి చెందిన మౌడి నెహిమీయా (35) గుర్తించారు. ఈ ప్రమాదంలో మృతుని బైక్ నుజ్జునుజ్జయింది. విషయం తెలుసుకున్న పొదిలి సీఐ టి వెంకటేశ్వర్లు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్య ద్వారా బాలికల సాధికారత
## మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 12)**
విద్య ద్వారా బాలికలు సాధికారత సాధించవచ్చునని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం మలాలా దినోత్సవం సందర్బంగా కనిగిరి పట్టణంలోని సమీకృత బాలికల వసతి గృహంలో బాలికల విద్య కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ విద్య బాలికలకు జ్ఞానం, నైపుణ్యాలు మరియు నమ్మకాన్ని అందిస్తుందని ఇది మెరుగైన జీవన అవకాశాలను పొందడానికి, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడానికి మరియు వారు సమాజాలలో చురుకుగా పాల్గొనడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల విద్య కోసం పోరాడిన మలాలా యూసఫ్‌జాయ్ స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని, ఆమె చేసిన కృషిని వివరించారు. బంగారు బాల్యం కార్యక్రమంలో విద్యాభివృద్ధి కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమం లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రకుమారి, ఐసిడిఎస్ బ్లాక్ కోఆర్డినేటర్, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యాముల్ గెర్షోమ్, బంగారు బాల్యం కమిటి సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి టిడిపి





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 12)**
సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం కుంచేపల్లి పంచాయతీ బూత్ నంబర్ 196 వద్ద టిడిపి యువ నాయకులు వరికుంట్ల నిరంజన్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ఈ ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఏమైనా సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటే వాటిని తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కొమ్మసాని వెంకటేశ్వరరెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రొఫెషనల్ వింగ్ మార్కాపురం నియోజకవర్గ సభ్యులు గిద్దలూరు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలోనే రాష్ట్రంలో ప్రగతి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం

## మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 12)**
సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో యాగంటి మల్లికార్జున ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం లో భాగంగా దుర్గి మండలంలోని అడ్డిగోప్పాల గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అడిగోప్పుల గ్రామంలో ఇంటింటికీ వెళ్లి, ఒక్క సంవత్సరం కూటమి ప్రభుత్వం మాచర్ల నియోజకవర్గంలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రజల సమస్యలు, అవసరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ ప్రజలు సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, ఇళ్ల పట్టాలు వంటి సమస్యలను యాగంటి దృష్టికి తీసుకురాగా సంబంచిన అధికారులతో స్వయానా ఫోన్ లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీలు పెరగవు అని మాత్రమే ముఖ్యమంత్రి చెప్పారు. అయితే ఐదేళ్ల తర్వాత మొదటిసారిగా విద్యుత్ చార్జీల తగ్గింపు కూడా మొదలయ్యింది. చంద్రబాబు చర్యల ఫలితంగా డిస్కంలు రూ.449.60 కోట్లను తిరిగి వినియోగదారులకే సర్దుబాటు చేసే పరిస్థితి వచ్చింది. కూటమి ప్రభుత్వం మీద నమ్మకంతో ఇప్పటికే పది లక్షలు కోట్లు పెట్టుబడులు వచ్చాయి అని మన రాష్ట్ర యువతకి ఉద్యోగాల అవకాశాలు కల్పించడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపటానికి చంద్రబాబు దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు. వచ్చే నాలుగేళ్లలో (2025-29) ఈ రాష్ట్రాలకు గణనీయమైన పెట్టుబడులు రాబోతున్నాయని వెల్లడించారు. వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ఏడాది పాలనలోనే చేశామని ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. పింఛన్ రూ. 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం, మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ అందజేస్తాం, మెగా డీఎస్సీతో 16437 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ కి సంసిద్ధంగా ఉంది కూటమి ప్రభుత్వం. కానీ జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్క టీచరు పోస్టు భర్తీ చేసిన పాపాన పోలేదు. చంద్రబాబు అన్న క్యాంటీన్ తో పేదల ఆకలి తీర్చితే జగన్మోహన్ రెడ్డి అన్న క్యాంటీన్ రద్దు చేసి పేదల కడుపు కొట్టారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదల ఆకలి తీరుస్తున్నారన్నారు. పి4 తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని ఇది ప్రజా ప్రభుత్వం. ప్రజల వద్దకు పాలన కాదు, ప్రజల మధ్యే పాలన. ఇంటింటికీ సుపరిపాలన అందిస్తున్నాం. చేసింది ధైర్యంగా ప్రజలకు చెప్తున్నామని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. ప్రతి నిరుపేద ఇంట నేడు సంక్షేమ సంబరం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల దాసు, మండల పార్టీ అధ్యక్షులు జానకి రామయ్య, యాగంటి నరేష్, మాగులురి నారయ్య, సూరే వెంకటేశ్వర్లు, ఆకుల చెన్నయ్య, మేకల రామారావు, పల్లె బుజ్జి, కొమ్ము ఆంధ్రయ, తిక్కకొండలు, బొట్టు కోటేశ్వరరావు, దుర్బాగుల ప్రసాద్ రావు, గాజుల ఆంజనేయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)**
శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం.. చతుర్వేద పారాయణ.. విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు భారత భాగవత భగవద్గీత రామాయణ శ్లోకాలను గానం చేసారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీవీ రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## వెలుగు ప్రాజెక్ట్ కార్యాలయంలో ఘనంగా 25వ వసంతోత్సవ కార్యక్రమం






**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 12)**
వెలుగు ప్రాజెక్టు ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రమైన ఉలవపాడు మండల మహిళా సమైక్య కార్యాలయం నందు శనివారం వెలుగు 25వ వసంతోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి నాగరాజకుమారి, పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా సమావేశాలు జరుపుకోవాలని ఉమెన్ లెడ్ ఏంట్రే ప్రేనూయార్ శ్రీనిధి ఉన్నతి రికవరీ చేయాలని చెప్పారు. ఉలవపాడు మండలంలో సపోటా మామిడి ద్వారా వివిధ రకాల ఉత్పత్తుల పైన తొందరగా శిక్షణ ఇస్తున్నట్లు అందుకు మీరు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కోరారు. కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలని ప్రతి మహిళ పురుగుమందులు వాడని కూరగాయలు ఆకుకూరలు పండించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి బ్యాంకు రుణాల డిపిఎం వెంకటేశ్వర్లు, ఏపీఎం కృష్ణయ్య ,మండల సమైక్య అధ్యక్షురాలు దన్యాసి విమలమ్మ, కార్యదర్శి మాణికల పద్మ, కోశాధికారి కత్తి కుమారి, సీసీలు, వివోఏలు, వివో ఓ బి పొదుపు సభ్యులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com